సంక్రాంతి శోభ

మహబూబాబాద్ అర్బన్: కాళోజీ వాకర్స్ ఆధ్వర్యంలో భోగి వేడుకలు



గూడూరు: భోగి మంటలు వేస్తున్న మండల వాసులు



డోర్నకల్: జెడ్పీ స్కూల్ సెంటర్‌లో భోగి మంటలు..



కొత్తగూడ: పొగుళ్లపల్లి రామాలయంలో..



సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పట్టే సంక్రాంతి పర్వదినోత్సవంలో భాగంగా భోగి వేడుకలు జిల్లా వ్యాప్తంగా శనివారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. చిన్నారులు, మహిళలు తమ ఇళ్ల ఎదుట రంగు రంగులతో పలురకాల ముగ్గులు వేస్తూ గొబ్బెమ్మలను పెట్టారు. పిండి వంటలు, పిల్లా పాపలతో ఇళ్లన్నీ సంతోషాలతో నిండిపోయాయి.

- సాక్షి నెట్‌వర్క్





నెహ్రూసెంటర్‌లో ముగ్గులు వేస్తున్న మహిళలు



కేసముద్రంలో..



డోర్నకల్‌లో..



మహబూబాబాద్ రూరల్: బహుమతులు అందజేస్తున్న వాసవీ క్లబ్ బాధ్యులు



పెద్దవంగర: బహుమతులు అందజేస్తున్న శైలారావు



మహబూబాబాద్: బహుమతులు అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



మరిపెడ: బహుమతులు అందజేస్తున్న వాసవీక్లబ్ ప్రతినిధులు



గార్ల: బహుమతులు అందజేస్తున్న ఎస్సై వెంకన్న



నెహ్రూ సెంటర్: బహుమతులు అందజేస్తున్న అజయ్‌సారథిరెడ్డి, తదితరులు



కేసముద్రం: ఓ ఇంటి ముందు అందమైన ముగ్గు



నెహ్రూ సెంటర్: రైతన్న ముగ్గు..



చిన్నగూడూరు: ముగ్గులు వేస్తున్న చిన్నారులు



కురవి: ఇంటి ముంగిట అందమైన ముగ్గు



నెహ్రూ సెంటర్: ముగ్గుల పోటీలు..



గార్లలో భోగి వేడుకలను నిర్వహిస్తున్న మహిళ

క్లుప్తంగా

క్రీడాకారులకు సన్మానం



తొర్రూరు: జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో సత్తాచాటిన క్రీడాకారులను సత్కరించారు. శనివారం డివిజన్ కేంద్రంలోని యతిరాజారావు పార్కు ఆవరణలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు హరిప్రియ, శివతేజ, వేదాంత్‌లను శాలువాతో సత్కరించారు. తాజాగా బెంగళూరులో జరిగిన సౌత్ ఇండియన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో అండర్–12 విభాగంలో హరిప్రియ బంగారు పతకం సాధించగా, బాలుర విభాగంలో శివతేజ, వేదాంత్‌లు బంగారు పతకాలు సాధించారు. తర్ఫీదునిచ్చిన శ్రీధర్ కరాటే అకాడమీ నిర్వాహకులు సోమ శ్రీధర్‌ను అభినందించారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వింజమూరి సుధాకర్, ప్రధాన కార్యదర్శి రాయిశెట్టి వెంకన్న, స్థానికులు పాల్గొన్నారు.

వైభవంగా పరమపదోత్సవం

మహబూబాబాద్ రూరల్: ధనుర్మాస ప్రతమ హోత్సవ వేడుకల్లో భాగంగా పట్టణంలోని శ్రీవేణుగోపాలస్వామి దేవాలయంలో అధ్యయనోత్సవం (పరమపదోత్సవం) శనివారం రాత్రి ముగిసింది. మూడురోజులపాటు ఆలయంలో శ్రీ రుక్మిణి సత్యభామసమేత శ్రీవేణుగోపాల స్వామివారు, గోదారంగనాథులు, ఆరుగురు ఆళ్వార్లకు ప్రత్యేక అలంకరణ, పూజలు నిర్వహించారు. బెంగుళూరుకు చెందిన ప్రముఖ తిరుప్పావై ప్రవచకులు కోయిల్ కండాడై వెంకటరామాచార్యులు ప్రవచనాలపై భక్తులకు వివరించారు.

అన్నార్తులను ఆదుకోవాలి



మహబూబాబాద్ అర్బన్: అన్నార్తులను స్వచ్ఛందంగా ఆదుకోేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఎమ్మెల్యే శంకర్ నాయక్ సతీమణి, మెడికల్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ సీతామహాలక్ష్మి అన్నారు. జిల్లా కేంద్రంలోని వేల్పుల సత్యానారాయణ కాలని దైవకృప ఆనాధ ఆశ్రమంలో పిల్లల మధ్య శంకర్‌నాయక్‌సీతామహాలక్ష్మిల కుమార్తై తేజస్వీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం పిల్లలకు భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ.ఫరీద్, వార్డు కౌన్సిలర్ గుగులోత్ బాలు నాయక్, కేసముద్రం ఎంపీపీ వోలం చంద్రమౌళి పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన వైస్ చైర్మన్



మహబూబాబాద్: ఖమ్మంనుంచి హైదరాబాద్ వెళ్తున్న వైద్యారోగ్య శాఖ, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావును మానుకోటలో మున్సిపల్ వైస్ చైర్మన్ మహ్మద్ ఫరీద్ కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

‘వందేభారత్ రైలును తిలకించవచ్చు’

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ రైల్వేస్టేషన్‌లో ఆగనున్న వందేభారత్ రైలును ప్రతి ఒక్కరూ తిలకించవచ్చని దక్షిణమధ్య రైల్వే శాఖ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎస్‌వీఎస్ మోహన్‌కుమార్ శనివారం తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం 12గంటల సమయంలో వందేభారత్ రైలు మహబూబాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకుంటుందన్నారు.

పతంగుల దుకాణాల్లో పోలీసుల తనిఖీలు



డోర్నకల్: పట్టణంలోని పలు పతంగుల దుకాణాల్లో శనివారం పోలీసులు తనిఖీలు నిర్వహించారు. చైనా మాంజా విక్రయాలను నిషేధించడంతో దుకాణాలలో విక్రయిస్తున్న దారాలు, మాంజాలను పోలీసులు తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎస్సై రవికుమార్ మాట్లాడుతూ.. నిషేధిత మాంజాను విక్రయించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

‘భగవద్గీత’ల పంపిణీ

నెల్లికుదురు: మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో స్వామి వివేకానంద జయంతి, సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం వివేకానంద సంస్కృతిక సమితి ఆధ్వర్యంలో ఇంటింటికీ భగవద్గీత గ్రంథాలను అందించారు.

అభివృద్ధి బాటలో నడిపిస్తున్న కేసీఆర్

డోర్నకల్: తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న సీఎం కేసీఆర్‌కు ప్రజల సంపూర్ణ మద్దతు ఉందని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నున్నా రమణ పేర్కొన్నారు. ఈనెల 18న ఖమ్మంలో జరిగే బీఆర్‌ఎస్ సభను విజయవంతం చేయాలని కోరుతూ.. శనివారం గొల్లచర్ల, చిలుకోడు, రావిగూడెం, ముల్కలపల్లి, తొడేళ్లగూడెం, వెన్నారం, ఉయ్యాలవాడ గ్రామాల్లో ఖమ్మం సభకు జనసమీకరణ కోసం సమవేశాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలునాయక్, పీఏసీఎస్ చైర్మన్ బిక్షంరెడ్డి, నాయకులు సత్తిరెడ్డి, రామనాథం తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర: ఈనెల 18న ఖమ్మంలో తల పెట్టిన సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఐలయ్య, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ కోరారు. శనివారం మండలంలోని పలుగ్రామాల్లో సమావేశాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సంజయ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు లింగమూర్తి నెహ్రూ, సోమారెడ్డి పాల్గొన్నారు.



డోర్నకల్: మాట్లాడుతున్న నున్నా రమణ

నెల్లికుదురు: ఖమ్మం బీఆర్‌ఎస్ బహిరంగ సభను జయప్రదం చేయాలని బీఆర్‌ఎస్ పార్టీ ఖమ్మం సభ నెల్లికుదురు మండల ఇన్‌చార్జ్ సమ్మారావు పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు పరుపాటి వెంకట్‌రెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివారెడ్డి, ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, నాయకులు వెంకన్న, వెంకటేశ్వరరెడ్డి, రమేష్, శ్రీను, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

‘బీజేపీ జెండా ఎగరడం ఖాయం’



పెద్దవంగర: మాట్లాడుతున్న కర్ర శ్రీనివాస్‌రెడ్డి

పెద్దవంగర: వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ జెండా ఎగరడం ఖాయం అని బీజేపీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామగ్రామాన బీజేపీ గద్దెలు నిర్మించాలని కార్యకర్తలకు సూచించారు. కేసీఆర్ నిరంకుశ, నియంత్రృత పాలనపై ప్రజల్లో వ్యతిరేకత ఉందన్నారు. ఎన్ని కుట్రలు, జిమ్మిక్కులు చేసిన వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ గెలుపునకు కార్యకర్తలు సైనికుల వలె పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములుగౌడ్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు సోమయ్య, మండల ప్రధానకార్యదర్శి శ్యామ్, రవి, అనీల్ పాల్గొన్నారు.

బీజేపీ ఎదుగుదల ఓర్వలేకనే విమర్శలు

తొర్రూరు: రాష్ట్రంలో బీజేపీ ఎదుగుదలను ఓర్వలేకనే బీఆర్‌ఎస్ నాయకులు అవాకులు చవాకులు పేలుతున్నారని బీజేపీ రాష్ట్ర నాయకులు పెదగాని సోమయ్య అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలో బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సోమయ్య మాట్లాడుతూ దేశానికి గుజరాత్ మోడల్ నిరుపయోగమని బీఆర్‌ఎస్ నేతలు మాట్లాడటం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో అర్బన్ అధ్యక్షుడు పల్లె కుమార్, జిల్లా కార్యదర్శి పరుపాటి రామ్మోహన్‌రెడ్డి, కౌన్సిలర్ కొలుపుల శంకర్, నాయకులు పాల్గొన్నారు.

రాజ్యాధికారానికి కృషి చేయాలి

నెహ్రూసెంటర్: గిరిజనులు రాజ్యాధికార సాధనకు కృషి చేయాలని లంబాడీ హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమా నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలో శనివారం సంఘం ముఖ్యకార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా భీమానాయక్ మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన హక్కుల సాధన కోసం గిరిజనులంతా ఐక్యంగా ఉంటూ గిరిజన రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలన్నారు. గిరిజనులకు పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, పోడు రైతులపై పెట్టిన అక్రమకేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. గిరిజన గ్రామ పంచాయతీలను రెవెన్యూ గ్రామాలుగా ఏర్పాటు చేసి వాటి అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలన్నారు. గిరిజనుల అభివృద్ధి, రాజ్యాధికారంపై చర్చించేందుకు ఈనెల 30వ తేదీన జిల్లాలోని కురవి మండలంలో సంఘం జిల్లా 3వ మహాసభలను ఏర్పాటు చేస్తున్నామని, గిరిజనులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బానోత్ వరుణ్‌నాయక్, భూక్య రవినాయక్, గుగులోత్ సునీల్‌నాయక్, భూక్య జేత్రాంనాయక్, తరున్‌నాయక్, వీరన్ననాయక్, బాలాజీనాయక్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న భీమానాయక్

మకరజ్యోతి దర్శనం పూజలు

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీధర్మశాస్త అయ్యప్పస్వామి వారి దేవాలయంలో శనివారం రాత్రి భక్తిశ్రద్ధలతో ‘మకరజ్యోతి దర్శనం’ పూజలు నిర్వహించారు. శబరిమలకు అయ్యప్ప స్వామివారి సన్నిధిలో సాయంత్రం 6.45 గంటలకు మకరజ్యోతి దర్శనం జరగగానే 30 సెకన్ల అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హారతి కర్పూరంను అర్చకులు వెలిగించారు. సీతామహాలక్ష్మి, మాలె మాధవి, అయ్యప్ప, మణికంఠ పాల్గొన్నారు.

గోదారంగనాథుల కల్యాణమహోత్సవం

మహబూబాబాద్ రూరల్: భోగి పండుగ వేడుకల్లో భాగంగా పట్టణంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో గోదాదేవిరంగనాథస్వామి వారి కల్యాణం శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఎంవి.కృష్ణప్రసాద్, నిర్వహణాధికారి, అర్చకుడు గుడి రాధాకృష్ణమూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై శ్రీగోదారంగనాథులను కొలువుదీర్చి విశేషంగా అలకరించి, పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ సీతామహాలక్ష్మి, డాక్టర్ బొడ్ల మధుసూదన్‌రావు, శ్రీనివాస్, ఉమా, నూతి మధుసూదన్ రావు, అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

కురవి: మండలంలోని రాజోలు గ్రామంలో శ్రీ వరదరాజుల స్వామి ఆలయంలో అంగరంగవైభవంగా భక్తి ప్రపత్తులతో శ్రీగోదారంగనాథుల స్వామి కల్యాణ మహోత్సవం కనుల పండువగా జరిగింది. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కలకోట రాము, కమిటీ సభ్యులు ఉప్పలయ్య, వెంకన్న, తాటి వెంకన్న, వెంకటరెడ్డి, జన్నారెడ్డి పాల్గొన్నారు.

గూడూరు: మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయ ప్రాంగణంలో శనివారం గోదారంగనాయకుల కల్యాణ వేడుకలు వైభవంగా జరిగాయి. భోగి పండుగను పురస్కరించుకొని ఎస్సై బొలగాని సతీష్‌గౌడ్ ఆలయంలో భక్తులకు తీర్థ ప్రసాదాల అనంతరం అన్నదానం చేశారు.

డోర్నకల్: స్థానిక వేంకటేశ్వరాలయంలో గోదాదేవి, రంగనాథస్వామి కల్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ధనుర్మాస ముగింపు వేడుకలను పురస్కరించుకుని చివరి రోజు ఆలయంలో నిర్వహించిన కల్యాణ వేడుకలను భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

మరిపెడ రూరల్: మరిపెడ మండల ఎడ్జెర్ల గ్రామ రామాలయం ఆలయంలో గోదారంగానాథుల కల్యాణ మహోత్సవం కనుల పండువగా జరిగింది. ఆలయ శాశ్వత కమిటీ చైర్మన్ కేతిరెడ్డి భారతిరెడ్డి సుధీర్‌రెడ్డి నేతృత్వంలో గోదాదేవి, రంగానాథులను చూడముచ్చటగా అలంకరించారు.

నెల్లికుదురు: మండలంలోని మధనతుర్తి గ్రామంలో కోదండ రామాలయంలో గోదాదేవి రంగనాయక స్వామి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. నైనాల గ్రామంలో గుట్టపై వెలసి ఉన్న శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం చుట్టూ ఎండ్ల బండ్లు, వాహనాలతో ప్రదక్షిణలు చేశారు.

గార్ల: ధనుర్మాసోత్సవాలను పురస్కరించుకొని గార్లలోని లక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో గోదాదేవి, రంగనాథుల కల్యాణ మహోత్సవంను వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ ఘనంగా నిర్వహించారు. దంపతులు కూర్చోగా, అర్చకులు కేఎల్ఎన్ చార్యులు కల్యాణ తంతును నిర్వహించారు.



మహబూబాబాద్ రూరల్: కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



గూడూరు శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో తాళిబొట్టు చూపిస్తున్న అర్చకులు



డోర్నకల్: వేంకటేశ్వరాలయంలో..



గార్లలో..



కురవి: రాజోలులో తాళిబొట్టు చూపిస్తున్న పండితుడు

అనుమానాస్పద స్థితిలో మృతి

గూడూరు: అనుమానాస్పద స్థితిలో ఓ కౌలు రైతు వ్యవసాయ బావిలో పడి మృతిచెందిన సంఘటన మట్రిమిట్ట శివారు తోటదస్రుతండాలో శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చిర్రకుంటతండాకు చెందిన లావుడ్య బాలూనాయక్ (36) మట్రిమిట్ల శివారులో ఓ రైతు పంట పొలాన్ని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. శుక్రవారం ఉదయం 10గంటలకు గూడూరులోని యూనియన్ బ్యాంకుకు వెళ్లి వస్తానని ఇంటి నుంచి వెళ్లిన బాలునాయక్ రాత్రి 9గంటల వరకు రాలేదు. దీంతో తండాలోని పలువురి ఇండ్లలో గాలించిన భార్య జ్యోతి ఈ రోజు ఉదయం తన భర్త కనబడుటలేదని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీంతో బాలునాయక్ కౌలు పంట చేసే వ్యవసాయ బావి వద్ద అతని దుస్తులు, చెప్పులు, సెల్‌ఫోన్ ఉందని వచ్చిన సమాచారం మేరకు బావిలో వెతికించగా అందులో మృతిచెంది కనిపించాడు. వెంటనే మృతుడి భార్య జ్యోతి తన భర్త మరణానికి పలువురిపై అనుమానం ఉందని ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దిలీప్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు..

డోర్నకల్: మండలంలోని ముల్కలపల్లి వద్ద శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం ముల్కలపల్లి సమీపంలో వెంకటేశ్వర్లు రోడ్డు ప్రక్కన నిల్చొని ఉండగా ద్విచక్రవాహనం ఢీకొట్టడంతో వాహనం నడుపుతున్న ఖమ్మం జిల్లా రూరల్ మండలం మంగళగూడానికి చెందిన నూనావత్ సురేష్(26)తోపాటు వెంకటేశ్వర్లుకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఖమ్మం తరలించి చికిత్స అందిస్తుండగా సురేష్ మృతి చెందాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

తల్లి మందలించిందని విద్యార్థి ఆత్మహత్య

దంతాలపల్లి: విద్యార్థి గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని పెద్దముప్పారం గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దముప్పారం గ్రామానికి చెందిన ధర్మారపు శ్యాం (13) మరిపెడ కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 5వ తరగతి చదువుతున్నాడు. గత నెల 16వ తేదీన పాఠశాల నుంచి పారిపోయి తిరిగి వచ్చాడు. దీంతో తల్లి మందలించడంతో మనస్తాపం చెందిన శ్యాం ఇంటి వద్ద ఉన్న గడ్డి మందు తాగాడు. చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం హాస్పటల్‌కు తరలించగా పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌లోని గాంధీ హాస్పటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మరణించాడు. మృతుడి తండ్రి ధర్మారపుప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.